# 25న జాతీయ ఓటర్ల దినోత్సవం



### ముఖ్యఅతిధిగా రాష్ట్ర గవర్నర్ హాజరు

### జాతీయ ఓటర్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదిన తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించనున్న జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి మిగతా 2లో

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 22 జనవరి 2025
పేజీలు 8




# ఫుడ్ కోర్టు కబ్జా

- పోలీస్, వీఎంసీ అధికారులకి నో ఎంట్రీ
- ప్రైవేట్ సెక్యూరిటీతో గస్తీ
- ప్రతి బండి వద్ద అక్రమంగా అనధికార వసూళ్ల పర్వం
- చోద్యం చూస్తున్న వీఎంసీ ఎస్టేట్ విభాగం
- బండ్ల వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఆ ముగ్గురు ?

వివరాలు 2లో



# అస్తవ్యస్తంగా.. తూర్పు టీడీపీ కేడర్

- 18వ డివిజన్ టీడీపీ కేడర్‌ను ఆశక్తిగా గమనిస్తున్న ప్రజలు
- డివిజన్ అధ్యక్షుడే అసలుసిసలు వసూల్ రాజా
- ఇళ్లు నిర్మించుకుంటే డబ్బులు ఇవ్వాల్సిందే..
- విగ్రహాల దాత ఒకరైతే.. పేరు మాత్రం డివిజన్ అధ్యక్షుడిదే..
- శిలాపలాకాలను సైతం అమ్మేసుకున్న వైనం
- అసంతృప్తితో 18వ డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు
- వర్గపోరును కాస్తంతైనా పట్టించుకోని తూర్పు ఎమ్మెల్యే

వివరాలు 2లో...



## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు

# మా సమస్యలుగా భావిస్తా

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ 7



# అస్తవ్యస్తంగా తూర్పు టీడీపీ కేడర్



**18వ డివిజన్ టీడీపీ కేడర్‌ను ఆశక్తిగా గమనిస్తున్న ప్రజలు**

**డివిజన్ అధ్యక్షుడే వసూల్ రాజా**

**ఇళ్లు నిర్మించుకుంటే డబ్బులు ఇవ్వాల్సిందే..**

**విగ్రహ దాత ఒకరైతే.. పేరు మాత్రం డివిజన్ అధ్యక్షుడికా?**

**శిలాపలాకాలను సైతం అమ్మేసుకున్న వైనం**

**అసంతృప్తితో 18వ డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు**

**వర్గపోరును కాస్తంతైనా పట్టించుకోని తూర్పు ఎమ్మెల్యే**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ ఓ మహోన్నతమైన చారిత్రక గౌరవం ఉన్న పార్టీ.. దానికి కారణం ఎవరంటే ముమ్మటికే పార్టీ క్యాడరేనంటూ ముఖ్యమంత్రి నుంచి సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం చెప్పకుండా ఉండలేరు. అలాంటి క్యాడర్‌ను ఎప్పటికప్పుడు చెదరగొడుతూ.. తమ స్వలాభం కోసం పార్టీని నష్టపరుస్తూ కొంత మంది నాయకులు కాలం వెలిబుచ్చుతున్నారు. అలాంటి పోకడే విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 18వ డివిజన్ లో కనపడుతుంది.. గత కొంతకాలంగా 18వ డివిజన్‌కు అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న వ్యక్తి తీరు పార్టీ క్యాడర్‌ను అసంతృప్తికి గురిచేస్తోంది.. పార్టీ సిద్ధాంతాలను, పార్టీ కట్టుబాట్లను పక్కకు పెట్టి తనకు నచ్చిన, తనకే నగదును సమకూర్చగలిగిన ఆ నలుగురిని మాత్రమే తనవెంటబెట్టుకుని పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు..

### శిలాపలాకాలను సైతం అమ్మేసుకున్నాడు

ఇతని దురాశ ఎంతదూరానికి చేరిందంటే ఇటీవల టీడీపీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకుని డివిజన్ లో పార్టీ అభిమానులు, సీనియర్ నాయకులు విగ్రహాలను దానం చేస్తే ఆ విగ్రహాల దగ్గర వేసే శిలాపలాకాలపై పేర్లను ఈ వ్యక్తి బహిరంగంగానే అమ్ముకున్నాడు.. మొదట పెడితే ఒక రేటు.. మధ్యలో పెడితే ఓ రేటు అని పేర్లు పెట్టుకోవాలని ఆశించిన వారి దగ్గర నుంచి రూ.3వేల నుంచి రూ.5వేలు అని వసూలు చేశాడు.. పార్టీనే నమ్ముకుని పార్టీకి ఎప్పటికప్పుడు వెన్నుదన్నుగా నిలిచే కొందరు సీనియర్ నాయకులకు కనీసం ఆహ్వానం కూడా ఇవ్వలేదు.. కొందరి దగ్గర డబ్బులు కూడా వసూలు చేసి కనీసం వారి పేరు కూడా వెయ్యకపోవడంతో డివిజన్‌లోని సీనియర్ నాయకులు ఆగ్రహంతో ఉన్నారు. ఇటీవల మరణించిన 17,18వ డివిజన్‌ల క్లస్టర్ ఇంచార్జ్ విగ్రహ ఏర్పాట్లకు డబ్బులు కేటాయించినా కూడా అతని పేరు కూడా రాసేందుకు ఈ డివిజన్ అధ్యక్షుడు ఇష్టపడేలేదంటే అతని దురాశ ఎటువంటిదో.. డబ్బు మీద తప్ప.. పార్టీ మీద ప్రేమ కానీ, బాధ్యత కానీ లేదని తెలియవస్తోంది.

### పార్టీకి పని చేసే వారిపై అడ్డంకులు

పార్టీతోనే ఉండి పార్టీకోసం పని చేస్తున్న సీనియర్ నాయకులను తాను పట్టించుకోకపోవడమే కాకుండా, వారు సమస్యలను పరిష్కరించేందుకు వెళుతుంటే వారిపై మీరెవరు ఆ సమస్యలు వద్దకు వెళ్లేదంటూ వారిపై బహిరంగంగానే నిప్పులు చెరుగుతూ, విమర్శలు చేస్తూ వారిని అడ్డుకుంటున్నారు. అడ్డుకున్న వాడు కనీసం డివిజన్‌లో కాలువల పొంగిపోతున్నా, పారిశుధ్యం కొన్ని చోట్ల అస్తవ్యస్తంగా ఉన్నకూడా పట్టించుకున్న పరిస్థితి లేదు. పార్టీలో ఎవరైనా తమ సొంత డబ్బులతో ఏ సందర్భంలోనైనా బ్యానర్లు వేసుకుని కట్టుకున్నా కూడా, తనకు మచ్చికైనా టౌనిప్లానింగ్ అధికారులతో వాటిని తొలగించేస్తున్నాడు.. ఇలా చేష్టలతో పార్టీని చెదరగొట్టడమే ఇతనికి పనిగా మారిదంటూ స్థానిక పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నారు.

### ఇళ్లు నిర్మించుకుంటే డబ్బులు ఇవ్వాల్సిందే..

18వ డివిజన్‌లో పేద ప్రజల శాతమే ఎక్కువ.. ఈ డివిజన్‌లలో ఎక్కువగా గజాలలోనే ఇళ్లు నిర్మించుకుంటుంటారు. ఎన్నో ఏళ్లు కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టుకుని, అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకుంటున్న పేదవారి దగ్గర ఇతని జులూం అంత ఇంత కాదు.. ఇళ్లు నిర్మించుకోవాలంటే తనకు ఖచ్చితంగా అడిగినంత ఇవ్వాలని, లేకుండా ఇళ్లు కాదు కదా కనీసం గోడను కూడా కట్టలేరని వారి వద్దకే వెళ్లి బెదిరిస్తున్నట్లు ఇక్కడి ప్రజలు చెబుతున్నారు. డివిజన్‌లో ఇళ్లు నిర్మించడమే కాదు.. చిన్న షెడ్డు వేసుకోవాలన్నా, వాటర్ ట్యాంక్ నిర్మించుకోవాలన్నా, కనీసం ఇంటి మరమ్మత్తు చేసుకోవాలన్నా కూడా తను చెప్పిన రేట్ ఇవ్వాలని లేకుంటే ఏపని సాగదని బెదిరిస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్క డివిజన్ బార్ యాజమానులకు, సిబ్బం దికి ఈ డివిజన్ అధ్యక్షుడు బెదిరింపులు జారీ చేస్తు న్నట్లు తెలియవస్తోంది.. తన డివిజన్‌లో బార్ లేకపోయిన పక్క డివిజన్ లోని బార్‌లకు వెళ్లి వారి టైమింగ్‌ల గురించి, వారు అమ్మే మద్యం గురించి వారిని అడిగి తెలుసుకుం టూనే.. తాను చెప్పినట్టు చేయకపోతే బార్ నిర్వహణకు అడ్డంకులు సృష్టిస్తానని బహిరంగంగానే బెదిరింపులు జారీ చేస్తున్నట్లు తెలిసింది...

### వర్గపోరును కాస్తంతైనా పట్టించుకోని తూర్పు ఎమ్మెల్యే..

ఒక డివిజన్ స్థాయి నాయకుడు తన పరిధి దాటి వ్యవహరిస్తూ.. ఇటు పార్టీనే గాక, ప్రభుత్వానికి విరుద్ధంగా వ్యవహరిస్తుంటే నియోజకవర్గానికి పార్టీ తరుపున ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే కనీసం పట్టించుకోక పోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.. క్రమశిక్షణే తమ పార్టీ గుర్తుంపు అని చెప్పే ఎమ్మెల్యే తన పార్టీకి చెందిన 18వ డివిజన్ అధ్యక్షుడు పార్టీకి, క్యాడర్ కి ఇంత నష్టం కలిగిస్తున్న ఏ చర్యలు తీసుకోవడం లేదంటేనే.. నాయకత్వంలో ఏ పొరపాటు ఉందో నని పార్టీ క్యాడరే తమలో తాము మాట్లాడుకుంటున్నారు.. డివిజన్ అధ్యక్షుడిపై ఫిర్యాదులు చేస్తున్నప్పటికి కూడా మీలో మీరే చూసుకోవాలనే ఎమ్మెల్యే తీరు సీనియర్ నాయకులు, కార్యకర్తలను అసహనానికి గురి చేస్తోంది.. పార్టీకి భవిష్యత్తుగా ఉండే క్యాడర్ ను నాశనం చేసే ఇలాంటి డివిజన్ అధ్యక్షుడిని చూసి చూడకుండా ఉంటే అతను పార్టీకి చేసే నష్టానికి ఎమ్మెల్యేను పూర్తి బాధ్యతలు వహించాల్సివస్తోందని గమనించాలి.....

### నియోజకవర్గం టీడీపీదే అయినా.. డివిజన్ లు మాత్రం వైసీపీకేనా?

తూర్పు నియోజకవర్గంలో గత మూడు విడతలుగా ఎమ్మెల్యే సీటు టీడీపీకే దక్కుతున్నా కూడా.. 17,18 డివిజన్‌ల కార్పొరేటర్‌ల సీట్లు మాత్రం వైసీపీనే చేజిక్కించుకుంటున్నారు. అంటే ఎమ్మెల్యే పై ఉన్న నమ్మకం ప్రజలకు డివిజన్ స్థాయి నాయకులపై లేకపోవడానికి కారణం వారిలో వారికే పడకపోడమేనని, వర్గాలుగా ఏనాడో విడిపోయారని, వారిలో లేని ఐకమత్యం ఫలితమే ఈ డివిజన్‌లు వైసీపీకి కంచుకోటులుగా మారిపోయాయి అనడానికి నిదర్శనం. డివిజన్‌లో ఎవరికి వారే పార్టీ ఆఫీస్‌లు నిర్వహించుకోవడంలోనే వారి ఐకమత్యమేమిటో తెలిసిపోతోంది..

ఎమ్మెల్యే మాత్రం తనను గెలిపించిన ప్రజలను పట్టించుకుంటారన్న మంచిపేరుతో పాటు.. పార్టీ క్యాడర్‌లో ఉన్న వర్గాలను పరోక్షంగా ఆయనే ప్రోత్సహిస్తున్నారనే చెడ్డపేరును కూడా మూటగట్టుకుంటున్నారని స్థానిక సీనియర్ టీడీపీ నాయకులు తమ బాధను వెల్లబోసుకుంటున్నారు.

## 25న జాతీయ ఓటర్ల దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమ విజయవంతానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఈ నెల 25వ తేదిన తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహణపై మంగళవారం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ వివిధశాఖల అధికారులతో పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నేతృత్వంలో రాష్ట్రస్థాయి జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించనున్నారన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ ముఖ్యఅతిధిగా హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాకు చెందిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరుకానున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాల్గొనే అతిధులకు అవార్డీలకు వేదిక ముందు సీట్లను కేటాయించి సూచకలను ఏర్పాట్లు చేయాలన్నారు. అవార్డీలు స్వీకరించేందుకు విచ్చేసే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు లైజినింగ్ అధికారులను నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణంలో ఓటర్ల నమోదుకు సంబందించిన కౌంటర్లను ఏర్పాటు చేసి 6ఎ, 6బి, 7 అండ్ 8 దరఖాస్తు ఫారాలను సిద్ధంగా ఉంచాలన్నారు. మాన్యశ్రీ గవర్నర్ చేతులమీదగా యువ ఓటర్లకు ఈపీఐసీ కార్డులను పంపిణి చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం, ప్రాంగణంలో నిరంతరం విధ్యుత్ సౌకర్యం ఉండేలా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి సంబంధించి లైవ్ ఫీడ్ సిస్టం, ఎల్ ఇ డీ స్క్రీన్ ఏర్పాటు, మీడియా కవరేజ్ ఏర్పాట్లను డీఐపీఆర్వో పర్యవేక్షించాలని సూచించారు. ఎన్సీసీ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని యువజన సంక్షేమ అధికారిని ఆదేశించారు. కళాశాలల, యూనివర్సిటీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని ఓటర్లుగా పేర్లను నమోదు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని ఆర్ఐఓకు సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమ విజయవంతానికి అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో సమర్ధవంతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మి నరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ఓ కొండరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ కోర్ట్ కబ్జా

**పోలీస్, వీఎంసీ అధికారులకి నో ఎంట్రీ**

**ప్రైవేట్ సెక్యూరిటీతో గస్తీ**

**ప్రతి బండి వద్ద అక్రమంగా అనధికార వసూళ్ల పర్వం**

**చోద్యం చూస్తున్న వీఎంసీ ఎస్టేట్ విభాగం**

**బండ్ల వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఆ ముగ్గురు ?**




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** బందర్ రోడ్డు ఫుడ్ కోర్టులో అసలు ఏం జరుగుతోంది. ప్రైవేట్ వ్యక్తులు ఫుడ్ కోర్టును ఆక్రమించుకొని అడ్డగోలుగా అనధికార వసూళ్లకు పాల్పడుతుంటే వీఎంసీ అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసులను సైతం ఫుడ్ కోర్టుకు రానీయకుండా ప్రైవేట్ వ్యక్తులతో గస్తీ కాపిస్తున్న పోలీసులు మౌనం వెనుక కారణమేంటి. ఫుడ్‌కోర్టులో ఆ ముగ్గురు వ్యక్తులు బండ్ల వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ప్రజాప్రతినిధి అండతోనే రెచ్చిపోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఇక పూర్తి వివరాల్లోకి వెళితే..

బందర్ ఫుడ్ కోర్టులో వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలులా కొనసాగుతుంటుంది. వ్యాపారం సక్కగా సాగుతుంటే ఇంకేముంది ప్రజాప్రతినిధుల అనుచరుల కళ్లన్ని వారిపైనే ఉంటాయి కదా. ప్రభుత్వాలు ఏముంటే ఆ ప్రజా ప్రతినిధి అనుచరులు ఫుడ్ కోర్టుపై వ్యాపారుల కాడ వసూళ్ల పర్వం కొనసాగిస్తారనే నానుడి ఉంది. కరెంటు, క్లీనింగ్ తో పాటు ప్రతి రోజూ బండి కి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న అటు వీఎంసీ అధికారులు చూసి చూడనట్లుగా వదిలేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. సాధారణంగా ఫుడ్ కోర్టులో బండికి పర్మిషన్ కావాలంటే ఎస్టేట్ అధికారులు వంద రూల్స్ పెడ తారు. తాజాగా ఫుడ్ కోర్టులో ఏర్పాటు చేసిన ఐదు బళ్లకు ఎటువంటి అనుమతులు లేవని ప్రచారం జరుగుతోంది. కేవలం ఒక వ్యక్తి మాత్రమే అనుమతినిచ్చి పెట్టిచ్చినా ఎస్టేట్ విభాగం అధికారులు ఏ మాత్రం యాక్షన్ తీసుకోలేదంటే ఫుడ్ కోర్డులో పరిస్థితి ఏ విధంగా జరుగుతుందో అర్ధం చేసుకోవచ్చు. మరోవైపు ముగ్గురు వ్యక్తులు ఫుడ్‌కోర్టును చేతుల్లోకి తీసుకొని దందాలు కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ బండి ఎక్కడ పెట్టాలన్న ఏ ప్లేసులో పెట్టాలన్న వీరు చెప్పిందే మాట. ఒకవేళ ఫుడ్ కోర్టు పెట్టే సమయం కన్న ముందుగానే ఫుడ్ కోర్టులోకి వస్తే అదనంగా డబ్బులు ఇవ్వాల్సిందే...లేకుంటే మరుసటి రోజు నుంచి ఆ ప్లేసు ఉండదని ఫుడ్ కోర్టులో వ్యాపారస్తులు వాపోతున్నారు. అయితే ఫుడ్ కోర్టులో వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నా వీఎంసీ అధికారులు స్పందించకపోవడం వెనుక ఆంతర్యం ఏంటోననే గుసగుసలు వినబడుతున్నాయి.

మరీ ముఖ్యంగా ఫుడ్ కోర్టుకి వచ్చే రెండు మార్గాల వైపు భారీ కేడ్లు పెట్టి మరీ ప్రైవేట్ సెక్యురిటీ తో నడిపిస్తున్నారు. భారీ కేడ్లు రాత్రి 9 గంటల నుంచి 12 గంటల వరకు ఒక్క పోలీస్ అధికారి రాకుండా ప్రైవేట్ వ్యక్తులతో గస్తీ కాపిస్తున్నారు. దీంతో ఫుడ్ కోర్టు కు ఎవరు రావాలన్న ఎవరు రాకూడదన్న ఈ ముగ్గురు గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే రావాల్సిన పరిస్థితి. అది అధికారులైనా పోలీసులైనా అనే ప్రచారం జరుగుతోంది. చూడాలి మరి ఇప్పటికైనా ఫుడ్ కోర్టులో దందాను వీఎంసీ అధికారులు అడ్డుకుంటారా ప్రైవేట్ గస్తీని తొలగించి పోలీసులు తమ ఆధీనంలోకి ఫుడ్ కోర్టును తీసుకుంటారా లేదోనని...



# అక్రమంగా తరలిస్తున్న గంజాయిపై పోలీసుల ఉక్కుపాదం



**చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద 218 కిలోల గంజాయిని పట్టుకున్న వత్సవాయి పోలీసు యంత్రాంగం....**

**సుమారు 30 లక్షలు విలువైన గంజాయి, 2 కార్లు స్వాధీనం**




**వత్సవాయి,జనవరి 21, మేజర్ న్యూస్ :** ఏపి రాష్ట్ర ప్రభుత్వం వారు రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించి రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్వి రాజ శేఖర బాబు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా అనేది లేకుండా చేయడానికి పటిష్టమైన నిఘా నేత్రం ఏర్పాటు చేశారు. పలు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్‌కి రాబడిన సమాచారం మేరకు వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరావు వారి సిబ్బందితో కలిసి చిల్లకల్లు టోల్ ప్లాజా సమీపంలో వాహన తనిఖీలు చేశారు. అదే సమయంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న రెండు కార్లు, నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 218 కేజీల గంజాయిని, గంజాయి తరలించడానికి ఉపయోగించిన రెండు కార్లను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రుకేయుల సమావేశంలో ఏసీపీ తిలక్ మాట్లాడుతూ నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి అని వెల్లడించారు. అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం, బెన్న భూపాలపట్నం గ్రామానికి చెందిన బియ్యాల నాగేశ్వరరావు (33), అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం, బెన్న భూపాల పట్నం గ్రామానికి చెందిన అనుమాల ప్రసాద్ (55),అనకాపల్లి జిల్లా రావికమతం మండలం మరుపాక గ్రామానికి చెందిన తలారి రమణ (29),నర్సీపట్నం మండలం, పాత బైపు రెడ్డి పాలెం గ్రామానికి చెందిన బైపు రెడ్డి ఎల్లయ్య (31) ఈ నలుగురు నిందితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించి జల్సాలు చేయాలనే ఉద్దేశంతో హైదరాబాదులో గంజాయికి మంచి గిరాకీ ఉంది అని తెలిసి ఈ అడ్డదారిని ఎన్నుకున్నారన్నారు. ఒరిస్సా రాష్ట్రంలో గంజాయి చాలా తక్కువ రేటుకు లభిస్తుంది వాటిని తీసుకొని హైదరాబాద్ తీసుకు వెళ్లి అక్కడ ఎక్కువ రేటు అమ్మితే అతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని నిర్ణయించుకొని ఏపి రాష్ట్ర సమీపంలోని ఒరిస్సా బోర్డర్ తండాలలో తక్కువ రేటుకు గంజాయి కొనుగోలు చేసి 2 కార్లలో సర్దుబాటు చేసుకొని అక్రమంగా గంజాయి తరలించారు. నర్సీపట్నం నుండి బయలుదేరి హైదరాబాద్ వెళుతున్న సమయంలో పట్టివేత చిల్లకల్లు టోల్ ప్లాజా వద్దా పట్టుకోవటం జరిగిందన్నారు. నగర పోలీస్ కమిషనర్‌కి రాబడిన పక్కా సమాచారంతో జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎస్ఐ ఉమా మహేశ్వరావు వారి సిబ్బందితో కలిసి చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు చేసి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారన్నారు. సుమారు 30 లక్షలు విలువైన 218 (109 ప్యాకెట్లు ఒక్కొకటి 2 కిలోలు) కిలోల గంజాయి, గంజాయి తరలిస్తున్న రెండు కార్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజూ బాదం తినడంతో ఆరోగ్య ప్రయోజనాలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ నెల 23వ తేదీ జాతీయ బాదం దినోత్సవం సందర్భంగా, న్యూఢిల్లీలోని మ్యాక్స్ హెల్త్‌కేర్‌లో రీజినల్ హెడ్- డైటెటిక్స్ రితికా సమద్దర్, రోజువారీ ఆహారంలో బాదం చేర్చుకోవడం వల్ల కలిగే కొన్ని తక్కువతెలిసిన ఆరోగ్య ప్రయోజనాలను పంచుకుంటున్నారు. కాలిఫోర్నియా బాదం, మెగ్నీషియం, ప్రోటీన్, రిబోఫ్లేవిన్, జింక్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మరిన్నింటితో సహా 15 ముఖ్యమైన పోషకాలకు మూలం. విటమిన్ ఈ యొక్క గొప్ప మూలం, బాదం. ఇది ఆరోగ్యకరమైన, మెరిసే చర్మానికి తోడ్పడుతుంది. ప్రోటీన్ యొక్క గొప్ప మూలం, కాలిఫోర్నియా బాదం. ఇది కండర ద్రవ్యరాశి పెరుగుదల, నిర్వహణకు మద్దతు ఇచ్చే పోషకంగా నిలుస్తుంది. బాదంలో విటమిన్ బి2, మెగ్నీషియం, భాస్వరం వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి ఆహారాన్ని శక్తిగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొన్ని బాదం గింజలు, కడుపు నిండిన అనుభూతిని కలిగించటంలో సహాయపడతాయి. బరువు నిర్వహణకు మద్దతు ఇవ్వడానికి వాటిని ఒకస్మార్ట్ ఎంపికగా చేస్తాయి. బాదంను సమతుల్య ఆహారంలో చేర్చినప్పుడు, మొత్తం, ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయని తేలింది. కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాల నుండి రక్తంలో చక్కెర పెరుగుదలను తగ్గించడంలో బాదం సహాయపడుతుంది. సమతుల్య ఆహారంలో బాదంపప్పును క్రమం తప్పకుండా చేర్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది.



## వైసీపీ మండల అధ్యక్షులపై జరిగిన దాడి సరికాదు

**పెనుగంచిప్రోలు,జనవరి 21, మేజర్ న్యూస్ :** మండలం రెం డు రోజుల క్రితం అనిగండ్ల పాడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కనకపుడి భాస్కర రావుని కొంతమంది వ్యక్తులు దాడికి ప్రయత్నించి దుర్భాషలాడిన విషయం తెలుసుకొని మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారిని కలిసి వివరాలు తెలుసుకొని దాడిని నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఖండించారు. అదే గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు పిడికిలి కోటేశ్వరరావుని, కందిమళ్ళ ప్రసాద్, మాజీ సొసైటి అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు ఇటీవలే కాలంలో అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చారని తెలుసుకుని వారి స్వగృహమునకు వెళ్ళి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవి కుమార్, రాష్ట్ర ఎంపీపీల సంఘ అధ్యక్షులు మార్కపుడి గాంధీ, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, దేవస్థాన చైర్మన్ డైరెక్టర్ పాలాది వెంకటరమణ, మండలం కో ఆప్షన్ నెంబర్ షేక్ జానియా, ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్, ఉన్నం శ్రీనివాసరావు, వేగినాటి నరసింహారావు, దోసపాటి ప్రసాదు, కొత్తపల్లి పెంటయ్య, కిలార్ రవి, కొత్తపల్లి నరసింహారావు, బెజవాడ శీను, కంభపాటి బుజ్జి, మాగం పూర్ణయ్య, ఉండేమొదల సైదేశ్వర రావు, కోటా రవి, యానాది సురేష్, దోసపాటి ప్రవీణ్, ఆదం, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ దాసరి మోహన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తల్లి మందలించిందని ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** తల్లి మందలించిందని యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, చల్లపల్లి నారాయణరావునగర్ కాలనీలో ఆరవ నెంబరు కాలువ సమీపంలో నివసిస్తున్న దేవనమైన శ్రీనివాసరావు పెద్ద కుమారుడు వెంకట వరప్రసాద్ (21) పెయింట్ పనికి వెళుతుంటాడు. శ్రీనివాసరావు సైతం పెయింట్ పనికివె ళుతుంటాడు. గత 15 రోజులుగా కుమారుడు పనికి వెళ్లకుండా ఇంటివద్దే ఉంటుండటంతో తల్లి మందలించింది. దీంతో మంగళవారం ఉదయం ఇంటిలో ఎవరూ లేని సమయంచూసి ఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తాత వెంకటేశ్వర్లు మనుమడు ఉరివేసుకుని ఉండటాన్ని గమనించి కుటుంబసభ్యులు, బంధువులకు చెప్పటంతో వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. చల్లపల్లి ఎస్ఐ పిఎస్వి. సుబ్రహ్మణ్యం సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించి యువకుని మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్షకు అవనిగడ్డ తరలించారు. వీఆర్వో మట్టా ఆంజనే యులు శవపంచనామా నిర్వహించగా, ఎస్ఐ సుబ్రహ్మ ణ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి తల్లిదండ్రులు, సోదరుడు, సోదరి ఉన్నారు. యుక్తవయ సులో ఉన్న ఇంటికి పెద్ద కుమారుడు అర్ధాంతరంగా చనిపోవటంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## అక్రమ మద్యం పట్టివేత



**కంచికచర్ల జనవరి 21 మేజర్ న్యూస్ :** అక్రమ మద్యం అమ్మకాలు జరిపితే సహించేది లేదని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశ్రపున్నీసా బేగం హెచ్చరించారు. మంగళవారం కంచికచర్ల లో గొట్టుముక్కల రోడ్డులో అక్రమంగా అనధికారికంగా మద్యం అమ్మకాలు జరుపుతున్న గూగులోత్ గంగ అనే మహిళ నుండి ఏడు మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనధికారికంగా మద్యం విక్రయాలు జరిగితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

## కోలాహలంగా కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ 'షాప్ అండ్ విన్ కార్' లక్కీడ్రా




**గుంటూరు మేజర్ న్యూస్ :** భారతీయ ఆభరణాల పరిశ్రమలో సుప్రసిద్ధమైన హరి కృష్ణ గ్రూప్ యొక్క ప్రముఖ బ్రాండ్ అయిన కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ, సత్తెనపల్లిలోని శ్రీ శివ శంకర జ్యువెలరీ మార్ట్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో 'షాప్ అండ్ విన్ కార్' పోటీ లక్కీ డ్రా విజేతను ప్రకటించింది. ఈ కార్యక్రమం కస్టమర్లు, అతిథుల నుండి అపూర్వ స్పందనను అందుకుంది. ఈ సందర్భంగా షాప్ అండ్ విన్ కార్ విజేతను వెల్లడించారు. గుంటూరు శ్రీలక్ష్మి జ్యువెలర్స్ లో కొనుగోలు చేసిన శ్వేత సరికొత్త కారును బహుమతిగా గెలుచుకున్న అదృష్టవంతులైన విజేతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా, కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ డైరెక్టర్ పరాగ్ షా, రిటైల్ భాగస్వామి, గుంటూరు శ్రీ లక్ష్మీ జ్యువెలర్స్ జె.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై అగ్రవర్ణాల దాడులు పరిపాటిగా మారాయి



**పెడన, మేజర్ న్యూస్:** దళితులపై అగ్రవర్ణాల దాడులు పరిపాటిగా మారాయని, ఈ దాడులు పథకం ప్రకారమే జరుగుతున్నాయని అనుమానాలు ప్రజల్లో కలుగుతుందని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మోదుముడి రామారావు అన్నారు. ఈ మేరకు దళిత హక్కుల పోరాట సమితి కృష్ణాజిల్లా కన్వీనర్ లింగం ఫిలిప్ పిలుపు మేరకు పెడన పదవ వార్డు తూర్పు తెలుగు పాలెం గ్రామానికి మంగళవారం విచ్చేసిన జిల్లా సిపిఐ శ్రేణులు దళితవాడను సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ దళితులపై అగ్రవర్ణాల దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని గత సంవత్సర కాలం నుండి పెడన మండలంలోని నాలుగు గ్రామాల దళితులపై దాడులు జరిగిన ప్రభుత్వం కానీ, పోలీసులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో రాను రాను దాడులు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రానికి కూత వేట దూరంలో ఉన్న పెడన పట్టణంలో ఇప్పటికే దళితులపై దాడులు జరుగుతున్న అధికారులు నిద్రావస్థలో ఉన్నారా అని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్న స్థానిక శాసనసభ్యులు అగ్రవర్ణాల వారికి కొమ్ముకాసేలా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయని అన్నారు. దళితులపై దాడి చేసిన అగ్రవర్ణాలకు చెందిన వారిని కఠినంగా శిక్షించాలని వారికి నాన్ వెలబుల్ వారంట్లు విధించాలని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్నా దాడులను కండిస్తున్నామని హెచ్చరించారు. తెలుగు పాలెం దళిత కుటుంబాలకి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతేగాక దాడి చేసిన వారిపై కఠిన చర్యలు చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం చేస్తామని అన్నారు. న్యాయం జరిగేవరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన సిపిఐ నాయకులు ఉన్నారు.



## పేరకలపాడులో ఉచిత పశు వైద్య శిబిరం

**కంచికచర్ల జనవరి 21 మేజర్ న్యూస్:** పేరకలపాడు గ్రామంలో మంగళ వారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి మానిటరింగ్ అధికారిని డాక్టర్ పద్మలత ఉపసంచాలకులు, సహాయ సంచాలకులు డాక్టర్ ఉమా పశువులను పరీక్షించారు రైతులు పశుపోషకులు గొర్రెలు మేకలు పెంపకం దారులు మినీ గో కులాలు బహు వార్షిక గ్రాసం రాయితీలపై ప్రభుత్వం ఇచ్చే విధానాలను వివరించారు అనంతరం ఈ శిబిరంలో 171 పశువులను పరీక్షించి మందులు అందజేశారు, గొర్రెలు మేకలకు నట్టల వ్యాధి నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో తీరిన తాగునీటి కష్టాలు



**జగ్గయ్యపేట,జనవరి 21, మేజర్ న్యూస్ :** మండలంలో జయంతిపురం గ్రామంలో గత ఐదేళ్లుగా 2వ వార్డులో తాగునీటి సమస్య వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు శాసన సభ్యులు శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి పంచాయతీ అధికారులతో మాట్లాడి గ్రామంలో ప్రజలకు తాగు నీటి సమస్య ఉండకూ దదని వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు దాహార్తిని చేర్చేందుకు ఒక బోర్ను ఏర్పాటు చేశారు. మంగళవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు, అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు చేయూతనందిస్తున్న సీఎంఆర్ఎఫ్

### ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు జనవరి 21 మేజర్ న్యూస్ :** అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకోలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో చేయూతనిస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద వర్గాలను ఆర్థికంగా ఆదుకునేందుకు అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నియోజకవర్గంలో ఇప్పటికే కోటి రూపాయలకు పైగా ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. పేదలను అన్ని విధాలుగా ఆదుకునేది తమ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని అభివర్ణించారు. నియోజకవర్గంలోని పేదలను ఆదుకునేందుకు పెద్ద ఎత్తున ఆర్థిక సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని మొవ్వ మండలం కూచిపూడి కి చెందిన చిందా చంద్రకళకు రూ.4,11,900లు, తోట్లవల్లూరు మండలం చినపులిపాక గ్రామానికి చెందిన బెజవాడ సరస్వతికి రూ. 84,605లు, పామర్రు మండలం కొమరవోలు కు చెందిన మెరుగుమాల నాంచారమ్మకు రూ.49,749లు, పెదమద్దాలి గ్రామానికి చెందిన గుళ్ళపల్లి బాజీకుమారి కి రూ.60వేలు, రిమ్మనపూడికి చెందిన పుట్టి వీరమ్మకు రూ.52వేలు, నిభానుపూడికి చెందిన మహమ్మద్ హబీబున్నిసాకు రూ.57,573 లు, జమీగొల్వేపల్లికి చెందిన యలమంచిలి వీర కోటేశ్వరరావుకు రూ.93,624లు, పామర్రుకు చెందిన ఘంటసాల త్రివిక్రమ సాయిరాంకు రూ.1,03,672 రూపాయల వంతున అందిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంద్రపు ఎనోష్ కు 10 లక్షల రూపాయలు, గురువిందపల్లి వెంకటేశ్వరమ్మకు లక్ష రూపాయలు, జుఝవరపు లక్ష్మికి లక్షా 25 వేల రూపాయలు వంతున మంజూరైన ఎల్ఓసి లను వారి కుటుంబ సభ్యులకు అందించారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడమే లక్ష్యం



### కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి మహర్దశ

### ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం, జనవరి 21, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆత్కూరు గ్రామంలో రూ.76 లక్షల మేర నిధులతో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి మహర్దశ వచ్చిందని అన్నారు. గ్రామాలతో పాటు జాతీయరహదారులను కలుపుతూ అనుసంధానంగా రోడ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. ఆంధ్రుల హక్కు గా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ను పరిరక్షించడానికి తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి కృషి చేస్తోందన్నారు. పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునర్జువింపచేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి కేంద్రం ద్వారా మన రాష్ట్రానికి శుభవార్తను చెబుతూనే ఉన్నారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ను పరిరక్షించేందుకు రూ.11.440 కోట్ల ఆర్థిక ప్యాకేజీకి మంజూరు చేస్తూ కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఎంతో ఉందన్నారు. అమరావతి పోలవరంకు కేంద్రం నిధులు మంజూరు చేయటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కేసుల నుండి విముక్తి చేయాలనీ రాష్ట్రాన్ని తాకట్టు పెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా హస్తిన పర్యటన చేస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం గా మైనస్ డిగ్రీల చలిలో యువకుడి లా దావోస్ పర్యటిస్తున్నారని చెప్పారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ అప్పుల్లో కూరుకుపోయిందని వ్యాఖ్యానించారు. స్టీల్ప్లాంట్ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఫలితంగానే రూ.11,440 కోట్లను కేంద్రం ప్రకటించిందని తెలిపారు. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్లాంట్ను గట్టెక్కించేది కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ళ సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), రాష్ట్ర తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, గ్రామ టీడీపీ అధ్యక్షులు అట్లూరి రామ్ కిరణ్, ఉంగుటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, గ్రామ ప్రముఖులు అడుసుమిల్లి రంగధామరావు, అడుసుమిల్లి రామబ్రహ్మం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, బాపులపాడు మండల టీడీపీ కార్యదర్శి పుట్టా సురేష్, స్థానిక టీడీపీ నాయకులు లంకా నాని, వడ్లమూడి సుబ్బారావు, తాతినేని సృజన్ బాబు, నాగరాజు, కొండేటి వెంకటేశ్వరరావు, కుందేటి చంద్రశేఖర్, మాదాల శ్రీనివాసరావు, నక్కా ప్రసాద్, మందాది రవీంద్ర, కడగల శ్రీనివాసరావు, కారం విజయ్, బొప్పన భాస్కరరావు, యలమర్తి నిఖిల్, సొంగా జయరాజు, షేక్ బాజీ షరీఫ్, కలపాక ఆశీర్వాదం, గంటా శ్రీను, సింగనపల్లి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ను ఉద్యానవనంగా మారుస్తాం

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట,జనవరి 21, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక డంపింగ్ యార్డ్ ను స్వచ్ఛఆంధ్ర ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో డంపింగ్ యార్డ్ మూలంగా ఇక్కడ పరిసర ప్రాంతాలన్ని చెత్తగా ఉండటంతో పాటు విలియంపేట, పద్మావతి నగర్ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇక్కడి నుంచి ఫిర్యాదులు రావడంతో ఎంపీ కేశినేని చిన్ని ని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి వివరించడం జరిగిందని వెంటనే ఎంపీ చొరవ తీసుకొని స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభితో మాట్లాడడం జరిగిందని,స్వచ్ఛ మిషన్ లో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను ఉద్యానవనంగా మార్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోనే పైలెట్ ప్రాజెక్టుగా జగ్గయ్యపేట ను ఎంచుకోవడం జరిగిందని, అందులో భాగంగా అక్షయ ఇన్నోవేటివ్ వారి ఆధ్వర్యంలో చెత్త నుంచి సంపద సృష్టించేలా, అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, దుర్వాసన రాకుండా చర్యలు తీసుకుంటామని,డంపింగ్ యార్డు ను కూడా ప్రజలు సందర్శించేలా ఉద్యానవనం లా శుభ్రపరుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నకిరకంటి వెంకట్,ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు, వేదులపూరి సైదా, దువ్వల రామకృష్ణ, మల్లెల కొండయ్య, జెట్టి సైదులు, తాళ్ల బసవయ్య, షేక్ మాబ్ మియా, స్వచ్ఛ ఆంధ్ర ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలిసి పని చేద్దాం.. గుడివాడ ప్రగతి సాదిద్దాం





### మున్సిపల్ శానిటేషన్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### స్వచ్ఛ గుడివాడ రూపకల్పనే మనందరి లక్ష్యం కావాలి

**గుడివాడ, మేజర్ న్యూస్ :** ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు కలిసి పని చేస్తే గుడివాడ ప్రగతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో పట్టణ పరిధిలోని పురపాలక సంఘ అధికారులు, శానిటేషన్ ఉద్యోగులు, సచివాలయాల కార్యదర్శులతో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ మన గుడివాడ మన వెనిగండ్ల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గుర్తించిన సమస్యలను ఉద్యోగుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రణాళిక బద్ధంగా అందరం కలిసి పనిచేస్తే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన కచ్చితంగా సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు పొలాసి ఉమా, పెద్దు శ్రీకాంత్, షేక్ ఇబ్రహీం, మున్సిపల్ అధికారులు, సచివాలయ శానిటేషన్, ఇమ్యూనిటీ కార్యదర్శులు, ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.ఆర్. ప్రాణ దాత డాక్టర్ వంశీకి సత్కారం





**అమరావతి మేజర్ న్యూస్ :** అదొక విపత్కర సమయం "కరోనా" కబళిస్తున్న సెకండ్ వేవ్ !.ఆసుపత్రులలో చేరిన వారు ప్రాణాలతో బయట పడి ఇంటికి చేరగలమని గ్యారంటీ లేని రోజులవి. శవాలు కూడా చూసేందుకు ధైరం చేయని కుటుంబ సభ్యులు, ఆసుపత్రుల సిబ్బంది శవాలను ఏమి చేశారో తెలియని రోజులవి ! అదే సమయంలో సీనియర్ పాత్రికేయులు, ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు హైదరాబాదు నగరంలోని బాచ్ పల్లి ఎస్.ఎల్.జి. ఆసుపత్రిలో చేరి 45 రోజులుగా ఆక్సిజన్ పై ఉండి ఎప్పుడు ఆఖరి శ్వాస వదులుతారోనని భయంతో ఎదురుచూస్తున్న బంధువులు, ఎస్.ఎస్.ఆర్. శ్రేయోభిలాషులు గంభీర వదనంతో కనపడని దుఃఖంతో "హి ఈజ్ నో మోర్" అని డాక్టర్లు చెప్పే మాటకు నిట్టూర్పులతో ఎదురు చూస్తున్న రోజులవి. ఆ సమయంలో డాక్టర్ వంశీ కృష్ణ ప్రత్యేక శ్రద్ధతో వైద్య బృందానికి తగు సూచనలు ఇచ్చి పేషెంట్ ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులును ప్రాణాలతో బయటకు తీసుకుని వచ్చిన రోజు అది. ! ఇక విషయానికి వస్తే ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు ను నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో మొదటి సారి డాక్టర్ వంశీ కృష్ణ చూశారు. వీరిద్దరి పరిచయం కేవలం ఒక రోజే. బాచ్ పల్లి ఎస్.ఎల్. జి. ఆసుపత్రిలో ప్రత్యేకంగా కరోనా కేసులు చూస్తున్న డాక్టర్ వంశీ కృష్ణ ఒక వార్డ్ లోకి వచ్చారు. ఒక్కసారి ఆయన తుళ్ళిపడ్డారు. తాను ఒక్క రోజు పరిచయం వున్న వారు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు అని గుర్తించారు. ఒక్కరోజు పరిచయం వున్న తాను ఆయనలో వున్న మంచితనం గుర్తించారు. అదే సమయంలో ఎస్.ఎస్.ఆర్. కుటుంబ సభ్యులు డాక్టర్ వంశీ కృష్ణతో మాట్లాడారు. ఇంకో ముంది ఆయన ఎస్.ఎస్.ఆర్.ని ప్రాణాలతో బయటకు తీసుకుని రావాలని ధృఢ సంకల్పం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో వున్న పలువురు రాజకీయ ప్రముఖులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు పరిస్థితిపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. తన మరణం ధృవపరచుకున్న ఎస్.ఎస్.ఆర్. మాట్లాడలేని స్థితిలో తన కుటుంబ సభ్యులకు సైగల ద్వారా ధైర్యంగా తాను అంతిమ ప్రయాణానికి శిద్ధంగా వున్నానని, తన గురించి విచారించవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అయితే ఎస్.ఎస్.ఆర్. శవం బయటకు వస్తుందని అనుకుంటున్న వారు ఒక్కసారి నిర్ఘాంతపడ్డారు. ఆయన ప్రాణాలతో బయటకు రావడం చూసి "డాక్టర్ల బృందం వాట్ ఏ వండర్ " ఇట్ ఈజ్ ఎ మిరాకిల్ " అని నిట్టూర్చారు. అయితే ఎస్.ఎస్.ఆర్. కోరిక మేరకు ఆయన్ని 108 వాహనంలో ఎక్కించకుండా ఆయన కుటుంబ సభ్యులు ఇంటికి చేర్చారు. మరో రెండు నెలల వైద్య చికిత్సా ఇంటి వద్ద తీసుకున్న ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు మృత్యుంజయుడు అయినాడు.డాక్టర్ వంశీ కృష్ణని సత్కరించిన ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు బుధవారం 15 వ తేదీన నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయానికి వచ్చిన తన ప్రాణాలు కాపాడిన డాక్టర్ వంశీ కృష్ణను ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. డాక్టర్లు వంశీకృష్ణని ఆదర్శంగా తీసుకోవాలని, ప్రజలకు ప్రాణాలు పూసే డాక్టర్ల సేవ విలువకట్టలేమని డాక్టర్ వంశీ కృష్ణ సేవలను ఎస్.ఎస్.ఆర్. కొనియాడారు. ప్రస్తుతం ఆయన బెంగుళూరులో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ తనకు ఎస్.ఎస్.ఆర్. ఎవరో తెలియదని, కానీ ఆయనతో ఒక్క రోజు పరిచయం నన్ను కట్టిపడవేసిందని ఆయన్ను ప్రాణాలతో బయటకు తీసుకుని రావాలని పేషెంట్ ఎస్.ఎస్.ఆర్. పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు చెప్పారు. ఒక్కరోజు పరిచయంతోనే ఎస్.ఎస్.ఆర్.మంచితనం తాను గుర్తించామన్నారు. తాము వైద్యం చేస్తున్న పేషెంట్లు ఆరోగ్యంతో తిరిగి ఇంటికి చేరాలని కోరుకుంటామని, అలాగే ఎస్.ఎస్.ఆర్.ని కూడా ట్రీట్ చేశామని, ఆయన గురించి పలువురు ప్రముఖులు చేస్తున్న ఫోన్ కాల్స్ ద్వారా ఎస్.ఎస్.ఆర్. అంటే ఎవరో తెలుసుకున్నామని ఈ సందర్భంగా వంశీ కృష్ణ వెల్లడించారు. తాను చేసిన చిన్న సహాయం కూడా మరవని ఆయన ఈరోజు అవకాశం తీసుకుని తనను ఘనంగా సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని డాక్టర్ వంశీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరి కూడా పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



**పామర్రు జనవరి 21 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా భూమి పూజ నిర్వహించారు. ముందుగా మండల కేంద్రమైన తోట్లవల్లూరు నుండి ఉయ్యూరు పోవు ఆర్ అండ్ బి రహదారి గుంతల పూడ్చివేత పనులను ప్రారంభించారు. సుమారు 40 లక్షల రూపాయల అంచనాలతో ఈ రోడ్డు మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం మండలంలోని ఐలూరు గ్రామ శివారు కనిగిరి లంకలో ఎంపీ నిధులు 20 లక్షలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 10 లక్షలు తో నిర్మించనున్న సిసి రోడ్లకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాటిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు మరమ్మత్తులకు నిధులు మంజూరు



**వత్సవాయి, జనవరి 21, మేజర్ న్యూస్ :** మండలంలో పోలంపల్లి గ్రామంలో ఆనకట్ట మరమ్మత్తుల నిమిత్తం ఇంజనీరింగ్ అధికారులు,కూటమి ప్రభుత్వ నాయకులు,ఆనకట్ట సాగునీటి సంఘాల అధ్యక్షులు రైతులు, రైతు ప్రతినిధులతో కలిసి ఆనకట్టను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) సందర్శించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం కావున రైతులకు బ్రిటిష్ వారు నిర్మించిన పోలంపల్లి ఆనకట్ట దశాబ్ద కాలంగా ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోక రైతులకు సాగునీటి ఇబ్బంది వస్తున్నందు వలన సమస్య విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) సహకారంతో నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు దృష్టికి తీసుకు వెళ్లగా సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులందరినీ పరిశీలన నిమిత్తం తీసుకురావడం జరిగింది. అధికారులు అందరూ కూడా రైతుల యొక్క సమస్యను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధలుగా పనిచేయాలని కోరారు. ఈ ఆనకట్ట బ్రిటిష్ కాలంలో నిర్మిత మై దాదాపుగా 20 వేల ఎకరాలు అధికారికంగా 10 వేల ఎకరాలు మెట్ట భూమిలో అనధికారికం గా సాగు అవుతూ వేలాది మంది రైతులకు రైతు కూలీలకు ఉపాధిగా ఉన్న ఆనకట్ట 2004లో ఆనాటి ప్రభుత్వం శాసనసభ్యులు అనాలోచిత నిర్ణయంతో కొత్త ప్రాజెక్టు నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడం వలన తెలంగాణ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూములు కోతకు గురై పంట పొలాలు కొట్టుకపోవటం వలన ఆనకట్టను మరమ్మత్తులు చేయుటకు నష్టపోయిన రైతులు అభ్యంతరం తెలుపుతున్నారు. కావున నష్టపోయిన రైతుల భూములను ప్రభుత్వం కొనుగోలు చేసి మరల రైతులకు నష్టం జరగ కుండా ఆనకట్టను మరమ్మత్తులు పూర్తిచేసే విధంగా అంచనాలు తయారు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి ప్రాజెక్టు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయించి రైతులకు ఏ విధమైన నీటి ఎద్దడి లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు, రైతు నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## నారాయణ ఈ - టెక్నో స్కూల్‌లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ



**నందిగామ, జనవరి 21, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతుపేట లో గల నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో ప్రిన్సిపాల్ కుమారస్వామి వారి ఆధ్వర్యంలో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు డాన్సులు, ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుమారస్వామి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క మనిషి జీవితంలో విద్యార్థి దశ అనేది ఎంతో ముఖ్యమైనదని, తమ తల్లిదండ్రుల కలలు,ఆశయాలకు అనుగుణంగా 10 వ తరగతి విద్యార్థులంతా బాగా చదువుకొని పరీక్షలలో మెరుగైన ఉత్తీర్ణత సాధించాలని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం. హరీష్, వివిధ బ్రాంచ్ ల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న నూరుద్దీన్‌కి విప్ శుభాకాంక్షలు



**నందిగామ, జనవరి 21, మేజర్ న్యూస్:** భారతదేశపు అత్యంత ప్రతిష్టాత్మకమైన సిఈపిఐ అవార్డ్ 2025 అందుకున్న నందిగామ ఏరోబిక్ గురువు మహమ్మద్ నూరుద్దీన్ సోమవారం ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రూప్ ఎక్సర్సైజ్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న నూరుద్దీన్ కి2025 తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు. మన నందిగామ జిల్లా పరిషత్ హై హైస్కూల్లో 2016 నుండి ఇప్పటివరకు ఉచితంగా వ్యాయామాలు చెబుతూ ఇలా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, మరెన్నో అవార్డులతో, మన నందిగామకు మంచి పేరు తీసుకో రావటం అభినందనీయమన్నారు.

## పరిటాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**కంచికచర్ల జనవరి 21 మేజర్ న్యూస్ :** తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించటమే ధ్యేయంగా రైతులను ముందుకు నడిపించడమే పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని మండల వ్యవసాయ అధికారి కే. విజయ కుమార్ తెలిపారు. కంచికచర్ల మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం పరిటాల గ్రామంలో మంగళవారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు, పశు వైద్య అధికారులు తమ శాఖల పథకాల గురించి వివరించడం జరిగింది. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సంపాదించటనికి మెలుకువలు తెలియపరచారు. సరియైన మెళుకువలు పాటించడం ద్వారా వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వనరుల కేంద్రం నుండి అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ మనిషా, మండల వ్యవసాయ అధికారి కె. విజయ్ కుమార్, గ్రామీణ వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## డివైఈఓగా బాధ్యతలు స్వీకరించిన డి.సాంబశివరావు



**నందిగామ, జనవరి 21, మేజర్ న్యూస్ :** డివిజన్ డి.వై.ఈ.ఓ.గా డి. సాంబశివరావు నందిగామ లోని తన కార్యాలయంలో పూర్తి స్థాయిలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డివైఈఓ., డి.సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా నందిగామ డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు డి.వై.ఈ.ఓ.కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## వీధి దీపాల కోసం వీఎంసీ వారి స్కై లిఫ్ట్ వెహికల్

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర వీధి దీపాలను అమర్చేందు, మరమ్మతులు చేసేందుకు సులభతరంలో చేసే స్కై లిఫ్ట్ వాహనాన్ని విజయవాడ నగర పాలక సంస్థ వారు 15వ ఆర్థిక సంఘం నిధులతో కొన్నారని ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్కై లిఫ్ట్ వాహనం, హై మాస్ట్ లైట్స్, ప్రధాన రహదారులు జాతీయ రహదారులలో ఉన్న వీధి దీపాలను అమర్చటం లేదా మరమ్మతులు చేయటం లాంటి వాటికోసం ఆధునిక వాహనం ద్వారా చేపట్టడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలను అందించగలమని అన్నారు. సుమారు ఒక కోటి 17 లక్షల విలువగల రెండు ఆధునిక స్కై లైట్ వాహనాలను 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేశారని, ఆధునిక వాహనాలతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు కల్పించడంలో విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

## పన్ను చెల్లింపులు ఇప్పుడు మరింత సులభం

### ఆన్లైన్ చెల్లింపుల కోసం ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ పేమెంట్




**విజయవాడ కార్పొరే షన్, మేజర్ న్యూస్ :** నగర ప్రజలు సకాలంలో సులభంగా పన్ను చెల్లించుటకు విజయవాడ నగర పాలక సంస్థ పరి ధిలో గల ఉన్న క్యాష్ కౌంటర్ అన్నిటి లోనూ గూగుల్ పే, ఫోన్ పే ద్వారా పన్ను కట్టేందుకు క్యూఆర్ కోడ్ను అందుబాటులోకి తీసుకొచ్చారు అని చెప్పారు విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్. విజయవాడ నగర పరిధిలో గల క్యాష్ కౌంటర్ అన్నిటిలోనూ ప్రజలు క్యూ లైన్లో నుంచొని క్యాష్ కౌంటర్ వద్ద నగదు చెల్లించడమే కాకుండా క్యూఆర్ కోడ్ ద్వారా పన్ను చెల్లించవచ్చని తెలిపారు. విజయవాడ నగరపా లక సంస్థ వారికి చెల్లించాల్సి న ఆస్తి, ఖాళీ స్థలం, వివిధ రకాల పన్ను చెల్లింపులు సకాలంలో చేసి విజయవాడ నగరపాలక సంస్థకు సహకరించాలని కమిషనర్ కోరారు.

## హైందవ శంకరావం విజయవంతం అయినందుకు అభినందనలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన నిర్వహించిన హైందవ శంకరావం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర ప్రాంత ఉపాధ్యక్షులు, సలహా మండలి సభ్యులు పల్నాటి వెంకటస్వామి నాయుడు పేరు పేరునా అభినందనలు తెలిపారు. స్థానిక గీతా మందిరంలో మంగళవారం విహెచ్ పి, ఆర్ఎస్ఎస్, బిజెపి భక్తులతో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ ప్రముఖ్ అన్నపరెడ్డి కృష్ణ, విశ్వహిందూ పరిషత్ ఖండ ప్రముఖ్ కమ్మిలి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రానున్న కాలంలో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమలపై సమావేశంలో చర్చించారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా విజయవంతం చేసేటందుకు శక్తి వంచన లేకుండా పనిచేయాలని నూతన ఉత్తేజాన్ని తీసుకురావాలని పల్నాటి వెంకటస్వామి నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జీవి నగరాయులు కోలా శ్రీమన్నారాయణ, తుంగల వెంకటగిరి, మునగాల బాలకృష్ణారావు తో పాటు పలువురు పాల్గొని వారి అభిప్రాయాలు సమావేశంలో తెలియజేశారు.

# పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





## ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

### 389 పశువులకు ఉచిత వైద్య సేవలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని పులిగడ్డ రైతు సేవా కేంద్రం వద్ద పశు ఆరోగ్య శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో ఈ నెలాఖరు వరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పశు పోషకులతో మాట్లాడి వారి పశువుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఉచితంగా మందులు అందచేశారు. పశువుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు వివరించే గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం పశువుల అంబులెన్సు పరిశీలించారు. అంబులెన్సు పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు రిపేర్లు చేయించుకుని పశు పోషకులకు అందుబాటులో ఉంచాలని అంబులెన్సు సిబ్బందికి సూచించారు. శిబిరంలో పశు వైద్యులు దాదాపు 60మంది పశు పోషకులకు చెందిన 389కు పైగా పశువులకు ఉచిత వైద్య సేవలు అందించారు. పశువులు, గొర్రెలు, మేకలలో నట్టల నివారణకు మందులు వేశారు. గొర్రెలు, మేకలలో మశూచి వ్యాధి నివారణకు టీకాలు వేశారు. కోళ్లకు కొక్కెర తెగులు, మశూచీ నివారణకు టీకాలు వేశారు. నియోజకవర్గ స్థాయి పశు వ్యాధి నిర్ధారణ శాల సిబ్బంది అరవై పశువుల నుంచి రక్త, పేడ, పాల నమూనాలు సేకరించి విజయవాడ ల్యాబ్ కు తరలించారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొందు సాంబశివరావు, సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, పులిగడ్డ పశు వైద్యాధికారిణి డాక్టర్ ఎం.సుధారాణి, సిబ్బంది పాల్గొన్నారు.



## రూ.కోటి పది లక్షలతో పులిగడ్డ ఆక్విడెక్టు అభివృద్ధి

### ఆర్ఎఫ్ఆర్ వద్ద మూడు నూతన గేట్ల ఏర్పాటు పూర్తి

### -పరిశీలించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ జీవనాడి పులిగడ్డ ఆక్విడెక్టు ను రూ.కోటి పది లక్షలతో అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పులిగడ్డ ఆర్ఎఫ్ఆర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మూడు నూతన గేట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లడ్ డామేజ్ రిలీఫ్ ఫండ్ (ఎఫ్.డీ.ఆర్) నిధులు రూ.18,80,000లతో ఎల్ఎఫ్ఆర్, ఆర్ఎఫ్ఆర్, సర్ ప్లస్ ఎస్కేప్ ల వద్ద మొత్తం పదకొండు నూతన గేట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్స్ (ఎస్.డీ.ఎం.ఎఫ్) నిధులు రూ.కోటి పది లక్షలతో పులిగడ్డ ఆక్విడెక్టును సమగ్రంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈ పొన్నూరు రవితేజ, నాయకులు మండలి శేషు, మండలి సుధీర్ పాల్గొన్నారు.

## 15వ వార్షికోత్సవ రథసప్తమి పోస్టర్ల ఆవిష్కరణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో వేంచేసియున్న ఉషా పద్మిని సమేత సూర్యనారాయణ స్వామివారి ఆలయ 15వ వార్షికోత్సవం రథసప్తమి మహోత్సవాన్ని పురస్కరించుకొని పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త తుంగల వీర వసంతరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీ మంగళవారం ఉదయం స్వామివారికి విశేష అభిషేకాలు, నిజరూప దర్శనం, అనంతరం సూర్య నమస్కారములు స్వామివారికి అలంకారాలు శాంతి కళ్యాణము నిర్వహించనున్నట్లు చెప్పారు. కావున భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి శాంతి కళ్యాణం తిలకించి తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించి స్వామి కృప కటాక్షాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దివి నరసింహమూర్తి సిద్ధాంతి పాకలపాటి రామచంద్రరావు, అన్నదాన నిర్వాహకులు తుంగల శ్రీనివాస పెరుమాళ్ళు తోపాటు పలువురు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల విస్తరణ భూసేకరణ పనులను సకాలంలో పూర్తిచేస్తాం

## జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.





ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లాలో జాతీయ రహదారుల ప్రాజెక్టుల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు వివరించారు. జాతీయ రహదారుల ప్రాజెక్టుల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రధాన కార్యదర్శి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జాతీయ రహదారుల ప్రాధాన్యతా రహదారుల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

ఎ కొండూరు మండలం రామచంద్రపురం వద్ద రహదారి విస్తరణ అభివృద్ధికి భూమిని సేకరించి నిర్మాణపనులను సాధ్యమైనంత మేరకు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నందిగామ వై జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై వెహికల్ అండర్ పాస్ నిర్మాణం చేయడం జరిగిందని దానికి అనుసంధానంగా అప్రోచ్ రోడ్ల నిర్మాణం దాదాపు పూర్తికావచ్చాయని ప్రధాన కార్యదర్శికి తెలిపారు. విజయవాడ బెంజ్ సర్కిల్ నుండి జాతీయ రహదారికి ఇరువైపుల సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. పనులకు సంబంధించి సంబంధిత నిర్మాణ సంస్థలతో సమావేశం నిర్వహించి పనులు వేగవంతం చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్లో డ్రైన్ల నిర్మాణానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ చంద్ర శేఖర్, కలెక్టర్ కార్యాలయం భూ సేకరణ పర్యవేక్షకులు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు మా సమస్యలుగా భావిస్తాం




**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ వివిధ దశల్లో ఉందని దానిపై త్వరలోనే ముఖ్యమంత్రి సమక్షంలో ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం వెన్యూ కన్వెన్షన్ హాల్లో విద్యుత్ ఉద్యోగులు (ఏపీఎస్ఈబీ) ఏర్పాటు చేసిన డైరీ-2025, క్యాలెండర్ ప్రారంభ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఏపీఎస్ఈబీ ఉద్యోగులు డైరీ - 2025ని మంత్రి ఆవిష్కరించారు. క్యాలెండర్ ను ఏపీ జెన్ కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్యుత్ ఇంజనీర్లు సంస్థ మనుగడ కోసం రాత్రింభవళ్లు పనిచేస్తారని కొనియాడారు. ఇతర రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు వ్యాపార సంస్థ కాదు సర్వీస్ సంస్థ అని అన్నారు. జిల్లాల్లో ఏఈలు, లైన్లమెన్ల సిబ్బంది కొరత ఉందని దాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయినా విద్యుత్ సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి సంస్థ కోసం పనిచేస్తున్నా రన్నారు. వేరే రాష్ట్రాల విద్యుత్ బో ర్డుల కన్నా మన రాష్ట్ర విద్యుత్ బోర్డు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని, ఉద్యోగులు కూడా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారన్నారు. విద్యుత్ సిబ్బంది 24 గంటలూ పనిచేసి రాష్ట్రానికి నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు అందిస్తున్నారన్నారు. రాత్రనక, పగలనక పనిచేస్తున్నారని, విజయవాడ వరదల్లో నేను వారి పనితనాన్ని ప్రత్యక్షంగా చూసానన్నారు. విజయవాడ వరదల్లో బాధితులకు అండగా ఉంటూనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రూ. 10 కోట్ల ను ముందుగా విద్యుత్ ఉద్యోగులు విరాళంగా అందించారన్నారు. వివిధ శాఖల సిబ్బంది దాన్ని స్ఫూర్తిగా తీసుకుని వరద బాధితులకు విరాళాలు అందించారన్నారు. ప్రతి ఏడాది పవర్ సెక్టార్ లో 6-7 శాతం పెరుగుదల కనిపిస్తుందన్నారు. ఇటీవల రెన్యూవబుల్ ఎనర్జీ కి ఎక్కువ అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీకి పెట్టుబడులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను చూసి వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 30 గిగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి తీసుకురావడానిక ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మన సంస్థ నుంచి కూడా 7 నుంచి 8 గిగా వాట్ల ఉత్పత్తి చేసేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ ఉద్యోగుల తెలియజేసిన సమస్యలను పరిశీలిస్తామన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేయాలని అంతేకాకుండా ప్రజలకు ఇంకా మెరుగైన విద్యుత్ సర్వీస్ లను అందించేందుకు మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలను మా సమస్యలుగా భావించి ముందుకు తీసుకువెళ్లతామన్నారు. ఏపీ జెన్ కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ నేను సివిల్ సర్వీసు లోకి రాకుముందు వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో ఇంజనీర్ గా పనిచేసానన్నారు. నాకు విద్యుత్ ఇంజనీర్ల కష్టపడే తత్వం తెలుసని, ఇంజనీర్లు రాత్రింభవళ్లు కష్టపడి పనిచేస్తారన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి తో మాట్లాడి రాబోయే రోజుల్లో ఇంజనీర్ల సంఖ్య పెంచుతామన్నారు. విద్యుత్ సంస్కరణల తరువాత విద్యుత్ ఇంజనీర్ల పాత్రి అద్వితీయంగా పెరిగిందన్నారు. ప్రతి షిఫ్ట్ లో ఇంజనీర్లు బాగా పనిచేస్తున్నారన్నారు. పవర్ సెక్టార్ లో వస్తున్న క్లీన్ ఎనర్జీ పాత్ర పై నేడు అందరూ చర్చిస్తున్నారని, దావోస్ లో కూడా ముఖ్యమంత్రితో ఎక్కువ మంది దీనిపైనే దృష్టి పెట్టినట్లు మనం చూడొచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్ కో ఎండీ కీర్తి చేకూరి, ఏపీఎస్ఈబీ నాయకులు శామ్యూల్, నాగప్రసాద్, రామారావు, గోపాలకృష్ణ, శైలేంద్ర, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే మిగిలిపోయిన అంబేద్కర్ స్మృతివనం పనులను పూర్తి చేస్తాం

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు ఆయన సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనంను సందర్శించి, మిగిలిపోయిన నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.... నవ్యాంధ్ర రాజధానిలో దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గత టీడీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందుకనుగుణంగా అమరావతిలో స్థలం కేటాయించి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. అయితే తదనంతర పరిణామాల నేపథ్యంలో గత ప్రభుత్వం ఆ ప్రాజెక్ట్ ను పక్కన పెట్టి, విజయవాడలో ఏర్పాటు చేసిందన్నారు. పనులు పూర్తికాకముందే ప్రారంభం చేసి ప్రజలను మోసం చేశారన్నారు. ఈ ప్రాజెక్టుకి సంబంధించి చాలా పనులు పెండింగ్‌లో ఉన్నాయి, పెండింగ్లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు పనిచేస్తున్నారని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.



## అడ్డూరి శ్రీరామ్ పనితీరు భేష్

**కష్టపడిన ప్రతిఒక్కరిని పార్టీ గుర్తిస్తుంది**

**ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా అడ్డూరి శ్రీరామ్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పురందేశ్వరి**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** బిజెపి లో కష్టపడిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని, అడ్డూరి శ్రీరామ్ కార్యకర్తలందరినీ కలుపుకొని మరింత నిబద్ధతతో పనిచేయాలని బిజెపి ఎపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సూచించారు . ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడి గా అడ్డూరి శ్రీరామ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యారావుపేటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ సమక్షంలో శ్రీరామ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి అడ్డూరి శ్రీరామ్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మోదీ ఏపి రాష్ట్రం అభివృద్ధి కి నిధులు కేటాయిస్తున్నారన్నారు. పోలవరం, విశాఖ ఉక్కు కోసం కేంద్రం నిధులు కేటాయించడంతో పాటు అమరావతి రాజధాని నిర్మాణం కోసం కేంద్రం సహాయం చేస్తుందన్నారు. అలాగే పంచాయితీరాజ్, టాక్స్





డెవుల్యూషన్ ఇలా అన్ని విధాలుగా కేంద్రం ఎపి కి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అదేవిధంగా అడ్డూరి శ్రీరామ్ ఎంత నిబద్ధతో పని చేయాలో ఆలోచించిన వ్యక్తని, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని కోరుకున్న అనివార్య కారణాల వలన సుజనా చౌదరి పేరు ప్రస్తావించారన్నారు. అయినప్పటికీ ఎలాంటి బాధ లేకుండా పార్టీ కోసం పనిచేశారన్నారు. అదేవిధంగా పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి తగిన ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ...కార్యకర్తల అందరికీ అందు బాటులో ఉంటూ నాయకత్వం ఇచ్చే పిలుపుమేరకు పార్టీ కార్యక్రమాలను నిర్వహించి విజయవంతం చేస్తానన్నారు. జిల్లా అధ్యక్షుడు గా మరోసారి సేవలందించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అందరినీ కలుపుకొని ఐక్యంగా ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా రాష్ట్ర ఇన్చార్జ్ పాతూరి నాగభూషణం, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామిని శర్మ, సూర్యనారాయణ రాజు, బిజెపి నేతలు వామరాజు సత్యమూర్తి, కిలారు దిలీప్, నూతలపాటి బాల, పైలా సోమినాయుడు, పోతిన బేసుకంటేశ్వరుడు, మువ్వల వెంకటసుబ్బయ్య, బుల్లా విజయ్, గుడివాడ నరేంద్ర రాఘవ పాల్గొన్నారు.



## పక్కా ప్రణాళికతో రీ సర్వే చేయాలి

**రీ సర్వే ప్రక్రియపై కార్యశాల నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పక్కా ప్రణాళికతో రీ సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గుడివాడలోని కొండపల్లి తాతిరెడ్డి మహిళా కళాశాల ఆడిటోరియంలో మంగళవారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి గుడివాడ డివిజన్ పరిధిలోని తహసిల్దార్లు, వీఆర్వోలు, సర్వేయర్లకు కార్యశాల నిర్వహించి, రీ సర్వే ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ, మండల సర్వేయర్లు రీ సర్వే ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తారని, సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా రీ సర్వే చేయాలన్నారు. సమస్యలు గల భూముల విషయంలో జాగ్రత్త వహించాలని, అనుభవదారులు హక్కుదారులు, ప్రైవేటు ప్రభుత్వ భూములు, భూ సేకరణ భూములు గుర్తించి నమోదు చేయడంలో క్షుణ్ణంగా పరిశీలించాలాన్నారు. రికార్డుల ప్రకారం సక్రమంగా ఉంటూ భూ యజమానులు లేదా రైతులకు సంబంధించిన భూ విస్తీర్ణం, భూ సరిహద్దులు వంటి వివాదాలు పరిష్కరించే క్రమంలో ఇరువురికి సమ్మతంగా ఉంటే సాధ్యమైనంత వరకు క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. రీ సర్వే సమయంలో భూమికి సంబంధించిన వ్యక్తులు స్వగ్రామంలో కాకుండా ఇతర ప్రాంతాలలో ఉంటున్నట్లయితే తప్పనిసరిగా సమాచారం అందించి పిలిపించాలని, ఇతర దేశాలలో నివసిస్తున్న వారి విషయంలో వారు సూచించిన వ్యక్తుల సమక్షంలో రీ సర్వే చేయాలన్నారు. భూమి నిజనిర్ధారణ (గ్రౌండ్ ట్రూతింగ్), భూమి ధ్రువీకరణ (గ్రౌండ్ వాలిడేషన్) ప్రక్రియలు సక్రమంగా జరిగితే రీ సర్వేలో నాణ్యమైన ఫలితాలు పొందవచ్చని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో రీ సర్వేకు సంబంధించిన హ్యాండ్ బుక్ ను సమగ్రంగా చదివి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ ప్రారంభించేముందు అందుకు సంబంధించిన వివరాలతో ఆయా గ్రామాలలో గ్రామసభతో పాటు ర్యాలీలు నిర్వహించి ప్రజలకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియకు సంబంధించిన అధికారులు, సిబ్బందితో పాటు ఆయా గ్రామాలలోని భూ యజమానులు రైతులతో కూడిన ఫోన్ నెంబర్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏ రోజున ఏ సర్వే నంబర్లు రీ సర్వే చేస్తున్నదీ సమాచారం అందించాలని సూచించారు. అనంతరం వారు రీ సర్వే ప్రక్రియపై రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర్ రావు, కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, గుడివాడ ఆర్డీవో జి బాల సుబ్రమణ్యం, తహసీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు చార్జీ వసూలు చేస్తే లైసెన్స్ రద్దు చేస్తాం

- ■ వినియోగదారుల నుంచి రసీదులో ముద్రించిన సొమ్మును మాత్రమే గ్యాస్ పంపిణీదారులు, డెలివరీ బాయ్స్ వసూలు చేయాలి
- ■ క్షేత్రస్థాయి తనిఖీలతో నిరంతర పర్యవేక్షణ
- ■ అదనపు సొమ్ము వసూలు చేస్తే టోల్ ఫ్రీ 1967 కు ఫిర్యాదు చేయొచ్చు....
- ■ జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : దీపం 2 పథకం అమలులో భాగంగా వినియోగదారులకు డెలివరీ బాయ్స్ ఎల్పీజీ సిలిండర్లు డెలివరీ చేసే సమయంలో అదనపు సొమ్ము వసూలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, అట్టు వసూలు చేసిన పక్షంలో సంబంధిత గ్యాస్ డెలివరీ బాయ్స్, పంపిణీదారుల పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అటువంటి గ్యాస్ పంపిణీ ఏజన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి వారి లైసెన్సులను రద్దు చెయ్యడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ హెచ్చరిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీపం-2 పథకము ద్వారా అర్హులైన ప్రతి వినియోగదారునకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుచున్నదని తెలిపారు. ఈ పథకంలో అమలులో భాగంగా ఎల్ పీజీ డెలివరీ బాయ్స్ వినియోగదారుల ఇంటి వద్ద సిలిండర్ లు సరఫరా చేయు సమయములో వినియోగదారుల నుండి నిర్ణీత మొత్తం కంటే అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు అందుతున్నాయని పౌరసరఫరాల కమీషనర్ వారు తెలియజేశారన్నారు. ఈ విషయమై జిల్లా లోని వివిధ గ్యాస్ పంపిణీదారులు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఎట్టి పరిస్థితులలోనూ గ్యాస్ వినియోగదారుల రశీదులో ముద్రించి ఉన్న ధరను మించి, గ్యాస్ వినియోగదారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేయరాదని స్పష్టం చేసినట్లు తెలిపారు. అలాగే, పౌర సరఫరాల సిబ్బందిని, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సిల్స్ అధికారులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, గ్యాస్ పంపిణీదారులు, డెలివరీ బాయ్స్ గ్యాస్ వినియోగదారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేయకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించడం జరిగినదన్నారు. అలాగే, గ్యాస్ వినియోగదారులు, వారికిచ్చిన రశీదులో ముద్రించి ఉన్న ధర కంటే అదనంగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ విధముగా కాకుండా లబ్దిదారుల నుండి గ్యాస్ ఏజన్సీలు అదనంగా డబ్బులు వసూలు చేసినట్లయితే, వినియోగదారుడు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ అధికారికి, మండల తహశీల్దార్/ పౌర సరఫరాల ఉప తహశీల్దార్ లేదా జిల్లా పౌర సరఫరాల అధికారి వారికి ఫిర్యాదు చేయవలసినదిగాను లేదా టోల్ ఫ్రీ నెం.1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కావున, వినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్లను ఎటువంటి ఆటంకం లేకుండా పంపిణీ చేయాలని, ఈ పథకములో ఎటువంటి అవకతవకలు జరిగినా బాధ్యులైన ఎల్ పీజీ డిస్ట్రిబ్యూటర్స్, డెలివరీ బాయ్స్‌పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ**



విజయవాడ, మేజర్ న్యూస్ : 15వ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, జిల్లాకు చెందిన కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ నెల 23వ తేది గురువారం ఉదయం 11 గంటలకు విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు జాతీయ ఓటరు దినోత్సవంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాలకు జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లి రమేష్‌ను స్వయంగా లేదా 9487916504లో సంప్రదించాలని డా.జి. లక్ష్మీశ తెలిపారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



కంచికచర్ల జనవరి 21 మేజర్ న్యూస్ : ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ పేద విద్యార్థినికి స్థానిక ఆర్యవైశ్యులు సాయం అందించి తమ ధాతృత్వాన్ని చాటుకున్నారు పేదరికం చదువుకు ఆటంకం కాకూడదన్న సదుద్దేశంతో తమ వంతు సాయం అందించి ఆవిద్యార్థినికి మేమున్నామంటూ భరోసా కల్పించారు. నందిగామ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కూరపాటి జోగయ్య కుమార్తె సాయి ప్రసన్న చెన్నైలోని భారత్ యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్నది. వారి ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న కంచికచర్ల ఆర్యవైశ్య సోదరులు ఆర్థికంగా ఆ విద్యార్థినిని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆర్యవైశ్యులందరూ 23,516 రూపాయలు సేకరించి స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ సన్నిధిలో, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సాయి ప్రసన్న తండ్రి కూరపాటి జోగయ్యకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

## కేకే వృద్ధాశ్రమంలో హరికృష్ణ జన్మదిన వేడుకలు



నందిగామ, జనవరి 21, మేజర్ న్యూస్: మండలంలోని మాగల్లు గ్రామం లోని కేకే వృద్ధాశ్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కోవెలమూడి సురేష్ కుమారుడు కోవెలమూడి హరికృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధుల సమక్షంలో కేక్ కటింగ్ చేపట్టారు. వృద్ధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు షేక్ కరీముల్లా, వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే ముత్యాలమ్మ

**ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు**



అమరావతి మేజర్ న్యూస్ : వివాహాలు కాని వారు ముత్యాలమ్మ తల్లిని దర్శించిన నెల రోజులలో వివాహాలు జరుగుతాయని ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. భద్రాచలం నుండి జటాయువు సీతమ్మ తల్లి నార చీరలు ఆర వేసుకున్న ప్రాంతం, పర్ణశాల వెళ్ళే దారిలో దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి ఆలయం ఉంది. ఈ తల్లి చాల శక్తి వంతమైన, కోరిన కోర్కెలు తీర్చే ముత్యాలమ్మ తల్లిగా బాగా ప్రాచుర్యం పొందింది. వివాహాలు కాని వారు అక్కడికి వెళ్ళి దర్శనం చేసుకున్న నెల రోజులలో వివాహాలు జరుగుతాయని, మళ్ళీ మీరు అమ్మ వారికి మొక్కులు తీర్చుకుంటారని ఆలయ నిర్వాహకులు చెబుతారు. అదేవిధంగా నెల రోజులు వ్యవధిలో తమ పిల్లలకు కళ్యాణాలు జరిగాయని అందుకే తాము మొక్కులు తీర్చుకుంటునట్లు భక్తులు చెప్పారు. స్వయంగా అమ్మవారి ఆలయానికి వెళ్ళి అమ్మవారిని ముట్టుకొని భక్తులు తరిస్తారు. తాము తెచ్చిన చీర సారె స్వయంగా ముత్యాలమ్మ తల్లికి సమర్పిస్తారు. ప్రతి మంగళ వారం ఇక్కడ "అన్నదానం" జరుగుతుంది. పర్ణశాల దర్శించిన భక్తులకు దుమ్ముగూడెం ముత్యాలమ్మ తల్లి ఆలయంలో మంగళవారం అన్నదానం చేస్తారు. అలాగే ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం (చిన్న అరుణాచలం)లో "నిత్యాన్నదానం" జరుగుతుంది. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు కుటుంబ సభ్యులు భద్రాచలం దర్శించిన తరువాత తరచూ ఈ రెండు దేవాలయాలను దర్శిస్తారు. అన్నదానం కూడా చేస్తారు.

## అడ్డూరి శ్రీరామ్‌కు కేదార్నాథ్ శర్మ శుభాకాంక్షలు



నందిగామ, జనవరి 21, మేజర్ న్యూస్: రాష్ట్ర అధ్యక్షులు పురందరీశ్వరి ఆశీస్సులతో విజయవాడ వెస్ట్ నియోజకవర్గ శాసన సభ్యులు సుజనా చౌదరి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా రెండవ సారి అడ్డూరి శ్రీరామ్ ఎన్నికవడం భారతీయ జనతా పార్టీకి మంచి ఊపుని స్తుందని జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీని ప్రగతి పదాన నడుపుతూ ఎన్నికల సమయంలో కార్యకర్తలందరిలో ఉత్సాహం నింపి కూటమి ప్రభుత్వ ఏర్పాటులో భారతీయ జనతా పార్టీకి ఈ ప్రాంతంలో పట్టు నిచ్చి విజయవాడ వెస్ట్‌లో భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు గెలవడానికి తన వంతు కృషి సల్పి బిజెపికి పేరు తీసుకొచ్చిన అడ్డూరి శ్రీరామ్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవ్వటం ఆనందదాయకమని ఆయన తెలిపారు రాష్ట్ర ఉపాధ్యక్షులు రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ రాజు రాష్ట్ర కార్యదర్శి ఎన్నికల పరిశీలకులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి శ్రీరాముని జిల్లా అధ్యక్షులుగా ప్రకటించారు.



## పలు అభివృద్ధి పనులు పరిశీలించిన కమిషనర్ రమణబాబు

నందిగామ, జనవరి 21, మేజర్ న్యూస్: పట్టణ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా డీలర్ కాలనీలో చేపట్టిన పైపులైను పనులను పర్యవేక్షించారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టుచున్న ముక్కపాటి నగర్ లో జరుగుతున్న పైప్లైన్ మరమ్మతులు దీనికి కేటాయించిన మెటీరియల్ను స్వయంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం అన్నా క్యాంటీన్ ను ఆహార పదార్థాలను స్వయంగా తనిఖీ చేసి సదరు సమయంలో భోజనం చేయుచున్న ప్రజలను అన్నా క్యాంటీన్‌లో గల ఆహార పదార్థాల గురించి ఎలా ఉన్నాయో అడగ్గా ప్రజలు భోజనం చాలా బాగుందని సంతృప్తి వ్యక్తపరిచారని తెలిపారు. వెంటనే రైతు బజార్లో కేటాయించిన షాపులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ పని శ్రీనివాసరావు, సచివాలయ వార్డు సెక్రటరీస్, వార్డు ప్లానింగ్ రెగ్యులైజేషన్ సెక్రటరీస్ పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999